క్లుప్తంగా

అన్నదాన కార్యక్రమాలు



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని మెంగారం, లింగంపేట తదితర గ్రామాల్లో దుర్గామాత ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాత మాలధారణ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాలధారణ భక్తులు, మహిళలు, గ్రామ పెద్దలు పిల్లలు పాల్గొన్నారు.

పంటమార్పిడి చేయాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) :పంటల సాగులో రైతులు ప్రతిఏటా పంట మార్పిడి చేయాలని ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ కళాశాల,రాజేంద్రనగర్ కళాశాల విద్యార్థులు అన్నారు.తాడ్వాయి మండలంలోని ఎర్రాపహాడ్ గ్రామ శివారులోని రైతు వేదిక కార్యాలయంలో ఆదివారం గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ్ కార్యక్రమంలో భాగంగా పంటలసాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అనిత, తిరుమల,ప్రణీత,శాంతి తదితరులున్నారు.

రైతులకు అండగా 'కిసాన్ సంఘ్'

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : భారతీయ కిసాన్ సంఘ్ రైతులకు ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని మండలాధ్యక్షుడు కొప్పుల నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి మహాసభ రైతుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపిందన్నారు.

హామీలను అమలు చేయాలి



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఆరు హామీలను ఇచ్చారన్నారు. పది నెలలు గడుస్తున్నప్పటికి అమలుకు నోచుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల బాధ్యులు మోహన్, స్వామి, రాజు, నర్సింలు తదితరులున్నారు.

స.హ.చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సహ చట్టం రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ సలీం సూచించారు. ఆదివారం మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలో అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షుడు సాదకలీ, మండల ప్రధానకార్యదర్శి నితిన్ గౌడ్ తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



లింగంపేట(ఎల్లారెడ్డి):మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన సత్యనారాయణకు ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు ఆదేశాల మేరకు రూ. 28, 500ల సీఎం సహాయనిధి చెక్కు అందజేశారు. మండల నాయకులు నగేష్, బైరయ్య, సంగయ్య, మదర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

నేడు గాంధారిలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

గాంధారి(ఎల్లారెడ్డి) : నేడు మండల కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేసినట్లు లైన్‌మన్ తిరుపతి రెడ్డి ఆదివారం తెలిపారు. గాంధారి, సర్వాపూర్, లింగంపేట్, శెట్పల్లి సంగారెడ్డి సెక్షన్ల పరిధిలోని వినియోగదారులు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు అందుబాటులో ఉంటారన్నారు.



దేశాయిపేట్ హనుమాన్ మందిరంలో పూజలందుకుంటున్న దుర్గామాత



ఎల్లారెడ్డి పట్టణంలోని చైతన్య యూత్ మండపంలో చండీహోమం



నాగిరెడ్డిపేటలోని కిచ్చన్నపేటలో పుష్పార్చన చేస్తున్న మహిళలు



గాంధారిలో యజ్ఞం చేస్తున్న భక్తులు

అమ్మవు నీవే అఖిల జగాలకు..

జిల్లావ్యాప్తంగా దుర్గామాతను భక్తులు భక్తిశ్రద్ధలతో కొలుస్తున్నారు. 56 రకాల స్వీట్లతో దుర్గమ్మకు నైవేద్యం సమర్పించారు. కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు.
– సాక్షి నెట్‌వర్క్



ఎల్లారెడ్డిలో కన్యకా పరమేశ్వరి అమ్మవారికి 56 స్వీట్లతో నైవేద్యం



లింగంపేటలో కూరగాయలతో అమ్మవారికి అలంకరణ



దేవునిపల్లిలో చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత వద్ద భక్తుల పూజలు



నిజాంసాగర్‌లోని పెద్దగుల్లాలో దుర్గామాతను దర్శించుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



కొత్త బాన్సువాడలో 56 స్వీట్లతో నైవేద్యం సమర్పించిన ఆర్యవైశ్య సంఘం మహిళలు



శాబ్దిపూర్‌లో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో దుర్గామాత వద్ద కుంకుమ పూజలు



నస్రుల్లాబాద్‌లో యువభారత్ దుర్గా భవానీ మండలి వద్ద దీపారాధన చేస్తున్న మహిళలు



రాజంపేటలోని దుర్గాదేవి మండపం వద్ద యజ్ఞం చేస్తున్న భక్తులు



దుర్గామాత మండపాలకు నియమ నిబంధనలు తెలియజేస్తున్న వీహెచ్‌పీ, దుర్గావాహిని ప్రతినిధులు



పట్టణంలో శ్రీశారదామాత ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



దోమకొండలో అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు



కామారెడ్డిలోని పెద్దబజార్ ఆజాద్ హిందు దుర్గా యువసేన మండపం వద్ద చండీయాగం



తాడ్వాయిలో దుర్గామాత మండపం వద్ద చిన్నారుల పూజలు

ఉత్సాహంగా బతుకమ్మ సంబురాలు



నాగిరెడ్డిపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



దేవునిపల్లిలో..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని వివిధ గ్రామాలలో బతుకమ్మ సంబురాలు కొనసాగుతున్నాయి. గత నాలుగురోజులుగా గ్రామాల్లో మహిళలు బతుకమ్మ ఉత్సవాలను జరుపుకుంటున్నారు. మండలంలోని గోపాల్‌పేట, నాగిరెడ్డిపేట, పోచారం తదితర గ్రామాల్లో మహిళలు బతుకమ్మలను తయారుచేసుకొని గ్రామాల కూడళ్లల్లో ఉంచి బతుకమ్మ ఆడారు. అనంతరం సమీపంలోని చెరువుల్లో, కాలువల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

కామారెడ్డి రూరల్ : మండలంలోని ఆయా గ్రామాల్లో బతుకమ్మ పండుగ సంబురాలు మహిళలు ఘనంగా జరుపుకుంటున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా తయారు చేసి గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఉంచి బతుకమ్మ పాటలపై ఆటలు ఆడుతున్నారు.



గర్గుల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చిన్నమల్లారెడ్డిలో బతుకమ్మను పేరుస్తున్న మహిళలు

'అంబేడ్కర్ ఆలోచన విధానంతో పనిచేస్తాం'



కామారెడ్డి అర్బన్ : అంబేడ్కర్ ఆలోచన విధానంతో బడుగుల సమస్యలను పరిష్కరించేందుకు ధర్మసమాజ్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ అన్నారు. ఆదివారం మధ్యాహ్నం ధర్మసమాజ్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని స్థానిక శ్రీరాంనగర్ కాలనీలో విశారదన్ మహారాజ్ ప్రారంభించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, బీసీలు పేదల పక్షాన నిలవడానికే ధర్మ సమాజ్ పార్టీ ఏర్పడిందన్నారు. ఆదిలాబాద్, నిర్మల్ ఉమ్మడి జిల్లాల రీజినల్ ఇన్‌చార్జి శంబుగళ్ల లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ ఉగ్రవాయి భోలేశ్వర్, కో–కన్వీనర్ అరవింద్ తదితరులున్నారు.

జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులకు సన్మానం

భిక్కనూరు : ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రతనిధులకు జంగంపల్లి వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గరిపల్లి సిద్దరాములు, యువజన విభాగం జిల్లా కార్యదర్శి కల్వకుంట్ల రమేశ్, ఉపాధ్యక్షుడిగా గందే శ్రీనివాస్, గౌత శ్రీనివాస్‌ను శాలువాలతో పూలమాలలతో సత్కరించారు. కామారెడ్డి చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గసభ్యుడు కొత్త శ్రీనివాస్, జంగంపల్లి వైశ్య సంఘం అధ్యక్షుడు కే.శంకర్, ప్రధానకార్యదర్శి జీపీ నాగరాజు, ప్రతినిధులు వెంకటేశం, శ్రీనివాస్,రాజ్‌వీరయ్య, సిద్దరాములు పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



భిక్కనూరు : వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన భిక్కనూరు సింగిల్‌విండో చైర్మన్ గంగ్లొ భూమయ్యను మండల కేంద్రంలో అఖిలపక్ష నేతలు ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు శాలువాలతో మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షం నేతలు తున్కి వేణు, నర్సింహా రెడ్డి, లింబాద్రి, మైపాల్ రెడ్డి, దయాకర్‌రెడ్డి, దుంపల మోహన్‌రెడ్డి, సుదర్శన్, రాజబాబుగౌడ్, బోడ నరేష్, పాలరాంచంద్రం, అందే మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం



భిక్కనూరు : గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్‌గా నియమితులైన మద్ది చంద్రకాంత్‌రెడ్డిని రామేశ్వర్‌పల్లి, బస్వాపూర్, తిప్పాపూర్ గ్రామాలకు చెందిన పలు యువజన సంఘాల వారు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భీంరెడ్డి, శివం యూత్ క్లబ్ ప్రతినిదులు సంతోషరెడ్డి, రాజిరెడ్డి, శ్రీకాంత్ కాంగ్రెస్ నేతలు తుడుం జీవన్, ఎల్లం, చందు, బాబు, లోకేష్, నందు పాల్గొన్నారు.

దోమకొండ కాంగ్రెస్ నాయకులు..



దోమకొండ : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన మద్ది చంద్రకాంత్ రెడ్డిని ఆదివారం దోమకొండ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు తిరుమల గౌడ్, డీసీసీ సెక్రెటరీ శ్రీకాంత్, యువజన విభాగం నాయకుడు శిరీష్ గౌడ్ తదితరులున్నారు.

శెట్పల్లి సంగారెడ్డిలో ఘనంగా బోనాలు

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి గ్రామంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆదివారం బోనాలు దుర్గామాతకు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ఇంటింటికి బోనం తీసుకొని గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించారు. దుర్గామాత మండపం చుట్టూ ఐదు సార్లు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి సమర్పించారు. పిల్లా పాలపలను, చల్లగా చూడాలని కొలిచారు. మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శెట్పల్లి సంగారెడ్డిలో బోనాలు ఊరేగిస్తున్న మహిళలు

కాంగ్రెస్ కార్యకర్తల సంబురాలు



భిక్కనూరు : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా మద్ది చంద్రకాంత్‌రెడ్డిని ప్రభుత్వం నియమించడంతో ఆయన స్వగ్రామమైన భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లిలో కాంగ్రెస కార్యకర్తలు ఆదివారం సంబురాలు జరుపుకొన్నారు. గ్రామంలోని భారత మత విగ్రహం వద్ద పటాకులు కాల్చారు. అలాగే ర్యాలీగా వెళ్లి భిక్కనూరులో సినిమా టాకీస్ వద్ద సంబురాలు నిర్వహించారు.

'అనుచిత వ్యాఖ్యలు తగవు'



బాన్సువాడ రూరల్ : మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు తగవని బాన్సువాడ పట్టణంలోని ఇస్లాంపుర మస్జీద్ కమిటి అధ్యక్షులు షేక్ నయీమ్ రజ్వీ అన్నారు. ఆదివారం ఆయన కమిటీ సభ్యులతో కలిసి మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన వ్యక్తిపై బాన్సువాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చట్టప్రకారం శిక్షించాలని సీఐ మండల అశోక్‌ను కోరారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలో క్రికెట్ టోర్నీని ఆదివారం సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ ప్రారంభించారు. పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు దివంగత గురు బసంత్ స్మారక టోర్నీని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. అనంతరం సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపర్చారు. ఈ టోర్నీలో 40 ఏళ్లు పైబడిన క్రికెట్ క్రీడాకారులే పాల్గొన్నారు. నిర్వాహకులు పంతులు నరేష్, గురు సురేందర్, మధుసూదన్, దేవేందర్ తదితరులున్నారు.



బాన్సువాడలో క్రికెట్ ఆడుతున్న పోచారం

సంక్షిప్తం

నేడు 15వ సామాజిక తనిఖీ ప్రజావేదిక

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 7వ తేదీన సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాగవర్ధన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన సామాజిక తనిఖీ పనులను ఈనెల 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ప్రతి గ్రామంలో ఆడిట్ చేసినట్లు ఆయన వివరించారు. ఆడిట్ వివరాలను 7న తేదీన మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం జరిగే సామాజిక తనిఖీ 15వ ప్రజావేదికలో చదివి వినిపిస్తామన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ చెల్లించాలి

కామారెడ్డి అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిపడ్డ 5 డీఏలను వెంటనే విడుదల చేయాలని టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మూడు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు డీఏలు రావాల్సివుండగా కాలయాపన జరుగుతుందని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా వెంటనే డీఏలను చెల్లిస్తే రాష్ట్ర పభుత్వ ఉద్యోగులు సంతోషపడ్తారన్నారు.

దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



భిక్కనూరు : మండల కేంద్రంలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అఖిల పక్షకమిటీ నేతలు, దుర్గదేవి మండపాల నిర్వాహకులు తీర్మానించారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సమావేశమైన వారు ప్రశాంతంగా దసరా ఉత్సవాలను నిర్వహించుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు తున్కి వేణు, నర్సింహారెడ్డి, నేతలు లింబాద్రి, మైపాల్‌రెడ్డి, దుంపల మోహన్‌రెడ్డి, అందే మహేందర్‌రెడ్డి, సుధర్శన్ బోడ నరేష్, పాల రాంచంద్రం తదితరులున్నారు.

కొనసాగుతున్న కుటుంబ సర్వే



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో పాతరాజంపేట శివారులో ఉన్న ఇందిరమ్మ కాలనీలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపడుతున్న ఇంటింటి కుటుంబ సర్వే ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు, హెల్త్ ప్రొఫైల్ సర్వేను అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్పీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులున్నారు.

దుర్గావాహిని సంయోజక్ నియామకం

కామారెడ్డి అర్బన్ : దుర్గావాహిని కామారెడ్డి నగర శాఖ సంయోజక్‌గా గుజ్జుల హరిణిరెడ్డి, సహ సంయోజక్‌గా బెల్దే సంజన, మాతృశక్తి సంయోజక్‌గా బెల్దే రాజశ్రీను నియమించినట్లు వీహెచ్‌పీ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు నిత్యానందం, గంగారెడ్డి తెలిపారు.